ప్రకాశం జిల్లా తేది: *23.07.2024*

**చట్టవ్యతిరేక, అసాంఘిక మరియు అనైతిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవు: ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ ఏఆర్ దామోదర్ ఐపీఎస్ గారు**

**గంజాయి వంటి నిషేధిత మత్తు పదార్థాలు రవాణా చేసినా , విక్రయించినా, సేవించినా ఉపేక్షించేది లేదు. మహిళలు, విద్యార్థినులపై వేధింపులు, అసభ్యకర మాటలు, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ లకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. సోషల్ మీడియాలో విద్వేషాలు రెచ్చగొట్టేలా అవాస్తవాలు, వదంతులు, దుష్ప్రచారాలు పోస్ట్ చేస్తే ఐటీ యాక్ట్ ప్రకారం చర్యలు.**

జిల్లాలో ఎవరైనా చట్టవ్యతిరేక, అసాంఘిక మరియు అనైతిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ గారు హెచ్చరించారు. జిల్లాలో స్పా సెంటర్ల ముసుగులో వ్యభిచారం, అసాంఘిక కార్యక్రమాలపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారని తెలిపారు.

జిల్లా వ్యాప్తంగా నగర శివారుల్లో ఉండే ఫామ్ హౌజ్‌లు, గెస్ట్ హౌస్ లు, రిసార్ట్స్, లాడ్జిలు, హోటల్స్ మరియు రిక్రియేషన్ క్లబ్ ల్లో నిబంధనలకు విరుద్ధంగా క్రాస్ మసాజ్, వ్యభిచారం, పేకాట, గ్యాంబ్లింగ్ వంటి చట్టవ్యతిరేక/అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదన్నారు.

జిల్లాలో గంజాయి రవాణా చేసేవారు, రిసీవ్ చేసుకునే వారితో పాటు లోకల్ పెడ్లర్స్ వారికీ లింకై ఉన్న నిందితులను, గంజాయి మరియు ఇతర మాదకద్రవ్యాలని సేవించే వారిపై ప్రత్యేక నిఘా ఉంచామని, జిల్లాలో ఎవరైనా గంజాయి వంటి నిషేధిత మత్తు పదార్థాలు రవాణా చేసినా , విక్రయించినా, సేవించినా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ప్రజా జీవనానికి, ప్రజాశాంతికి భంగం వాటిల్లే విధంగా బహిరంగ ప్రదేశాలలో, జనావాసాల్లో మద్యం సేవిస్తున్న వారిపై, విద్యా సంస్థలు, బస్ స్టాప్ లు, లేడీస్ హాస్టల్స్ , దేవాలయాలు, పార్కులు, సినిమా హాల్స్, రోడ్లు మీద మహిళలు, విద్యార్థినులపై వేధింపులు, అసభ్యకర మాటలు ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ కు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవన్నారు.

మెడికల్ షాపులు డ్రగ్స్ & కాస్మోటిక్స్ యాక్ట్ నియమ నిబంధనలు అనుసరిస్తూ నిర్వహించాలని, మందులకు సంబంధించిన రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించుకోవాలని, ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతూ కాలం చెల్లిన మందులు, అక్రమ/నిషేధిత మత్తు మందులు అమ్మకాలు జరిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

సోషల్ మీడియా మరియు ఇతర మాధ్యమాల్లో ఎవరైనా అవాస్తవాలు, వదంతులు, దుష్ప్రచారాలు, వివాదాస్పద విషయాలు లేదా తప్పు దారిపట్టించే సమాచారం, వీడియోలు/ఫోటోలు పోస్ట్ చేసినా, కుల, మత, రాజకీయ విద్వేషాలు రెచ్చగొట్టి శాంతి భద్రతలకు విఘాతం కల్గించేలా ప్రవర్తించినా వారిపై మరియు అడ్మిన్ లపై ఐటీ యాక్ట్ ప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

వాహనాలకు అసాధారణ/ట్యాంపరింగ్ (ఫలానా వారి తాలూకా ) నెంబర్ ప్లేట్లు వాడరాదని, నెంబర్ ప్లేట్లు యం.వి యాక్ట్ నిబంధనల ప్రకారం ఉండాలని, భయంకరమైన సౌండ్స్ వచ్చే మాడిఫైడ్ సైలెన్సర్‌లు, సైరన్స్ అమర్చి శబ్ద కాలుష్యం సృష్టించడమే కాకుండా ఇతర వాహనదారులు, ప్రజలకు అసౌకర్యాన్ని, భయాన్ని కల్గిస్తే చర్యలు తప్పవని, వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, మైనర్లకు డ్రైవింగ్ ఇవ్వరాదని, అతి వేగం, మద్యం సేవించి హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపి తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలకు హాని కలిగించవద్దని సూచించారు.

జిల్లాలో ఎక్కడైనా చట్టవ్యతిరేక/అసాంఘిక కార్యకలాపాలపై సమాచారం ఉంటే వెంటనే డయల్ 112/100 నెంబర్ కు మరియు పోలీస్ వాట్సాప్ నెంబర్ 9121102266 ద్వారా సమాచారం అందించాలని జిల్లా ఎస్పీ గారు ప్రజలను కోరారు.

